16 పేజీలు అణా: R. No. M. 3152.

సం॥ చందా రు 4:

# జమీన్ రైతు

పల్లెటూళ్లకు వార్తల నందిచ్చే జాతీయ వార పత్రిక.

—సంపాదకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు.

| సంపుటం 11 | శుక్రవారము : నెల్లూరు : 16—2—40. | సంచిక 7 |
|---|---|---|

# యుద్ధ వార్తలు

## జర్మనీకి రష్యన్ సప్లయి:

గత మహాసంగ్రామంలో జర్మనీని అష్టదిగ్బంధనం చేసి యేసరకులు పోకుండా చేసి లొంగదీశాయి బ్రిటను ఫ్రాన్సులు. అదే పాచికనే యీసారికూడా వేసాయి. జర్మనీకి సరకులు పోకుండా సర్వవిధాలా ప్రయత్నిస్తున్నాయి. బాల్కను రాజ్యాలనుండి విశేషంగా జర్మనీకి ఎగుమతులు జరుగుతుండేవి. కాని నేడు జర్మనీ రొఖమిచ్చి కొనే పరిస్థితులలో లేనందున, ఆ రాష్ట్రాల్లో ఎచ్చటనైనా ఆహారపదార్థాలుగాని ముడివస్తువులుగాని అమ్మకానికి సిద్ధంగావుంటే బ్రిటిషు, ఫ్రాన్సు కంపెనీలవారు వెళ్లి జర్మనీకి యేవస్తువులు అవసరమో, వాటినన్నిటిని రొఖమిచ్చి కొనేస్తున్నారు. ఈవిధంగా బాల్కను రాజ్యాలనుండి జర్మనీకి ఒక్కవస్తువు కూడా పోకుండాచేయాలని ప్రయత్నిస్తున్నారు. కాని యీవారంలో జర్మనీ రష్యాతో వర్తకపుటొడంబడిక గావించుకొన్నందున యీదిస్బ్బ కొంతవరకు తొలగిందనే చెప్పావచ్చు. జర్మనీ యంత్ర సామగ్రిని రష్యాకు ఎగుమతిచేసి రష్యాలో అనేక ఫ్యాక్టరీలను నిర్మించుటకును, కృత్రిమ రబ్బరును విస్తారంగా తయారుచేయుటానికి పెద్ద ఫ్యాక్టరీలను జర్మనులచే నిర్మించడానికి ఒప్పుకొనిరి. దీనికి బదులుగా ఆహారపదార్థాలను, పంటసరకులను, లోహపదార్థాలు మొదలగు ముడిసరకులను జర్మనీకి సప్లయిచేయడానికి అంగీకరించింది.

★

## జర్మనీ ఉత్తర్వు:

జర్మనీకి ఇనుము అవసరంగా కావలసివుంది. మునుపు దీన్ని సప్లయి చేస్తుండిన స్వీడన్ నేడు నిరాకరించింది. అందుచేత జర్మనీలో వుండే గ్యాసు, విద్యుచ్ఛక్తి లాంతరు స్తంభాలను, ఏనామెల్ చేసిన ప్రకటన రేకులను, పేర్లుగల రేకులను, వస్త్రమున్నానికి వుపకరించు ఆలమార్లను, ఇనుపతలుపులను, కిటికీతలుపులను ప్రజలు ప్రభుత్వ స్వాధీన పెట్టాలని నాజీ ప్రభుత్వంవారొక వుత్తర్వుగావించారు.

★

## హిట్లరు ఎత్తు!

ఇటలీ రష్యాల తోడ్పాటులో బ్రిటను, ఫ్రాన్సుల సామ్రాజ్యాన్ని విధ్వంసనం చేయాలని హిట్లరు ఆలోచన. ప్రపంచమందు ఇటలీ, జర్మనీ, రష్యా, జపానుల సామ్రాజ్యాలను నూతనంగా స్థాపించవచ్చునని ఆయా దేశాలకు హిట్లరు పాచికలు వేశాడు. ఈవుద్దేశంతో ఆయన విదేశాంగ మంత్రి ఇటలీ, జపాను, రష్యాలలో రహస్య సంప్రతింపులు జరుపుతున్నాడు. కాని రష్యా ఫిన్లాండు యుద్ధంలో మునిగివుండటం మూలాన హిట్లరు ఎత్తులను గురించి ఆలోచించడానికి అవకాశం లేకుండావుంది. ఏలాగైనా బాల్కను రాజ్యాల మీదికే రష్యాను త్రిప్పాలని, ఇటలీ సానుభూతిని సంపాదించాలని హిట్లరు పన్నుగడ.

★

## అమెరికా శాంతిప్రయత్నం:

అమెరికా ప్రెసిడెంటు రూజువెల్టుగారి సహాయ కార్యదర్శి సమ్నర్ వెల్సుగారు ఇటలీ, ఫ్రాన్సు, జర్మనీ, ఇంగ్లాండు దేశాలలోని పరిస్థితులను స్వయంగా తెలుసుకొనుటకై యీ నెల 17 వ తేదీన బయలు దేరనున్నాడు. ఈనాలుగు దేశాలకు తప్ప మిగిలిన దేశాలకు వెళ్లడు. ఈయన సేకరించే విషయాలన్నీ అతి రహస్యంగా వుంచబడుతాయి. ఇంతేగాకుండా అమెరికా తటస్థ రాజ్యాలతో శాంతి సంప్రతింపులు కూడా జరుపుతున్నది. కాని యీ సంప్రతింపులు ప్రస్తుత యుద్ధాన్ని ఆపుచేయడానికి కాదనీ, యుద్ధానంతరం ఏ పద్ధతిమీద నూతన ప్రపంచ పరిణామం జరుగాలనే విషయంగురించే సంప్రతింపులు వుద్దేశింపబడ్డాయనీ, అన్ని రాజ్యాలకు ఆర్థిక వర్తక వ్యాపార సౌకర్యాలు కలుగజేయుటకు అన్ని దేశాలు తమ ఆయుధబలమును తగ్గించుకొనుటానికి ఆలోచించారనీ తెలుస్తున్నది. కాని ఎంతవరకు రూజువెల్టుగారి ప్రయత్నం కొనసాగ గలదనేదే సంశయం. బ్రిటను ఫ్రాన్సుల సామ్రాజ్యవాదం నశించేంతవరకూ యుద్ధం చేస్తానని హిట్లరు గర్జిస్తున్నాడు. యుద్ధానికి పూర్వముండిన పరిస్థితులు పునఃప్రతిష్ఠ అయితేనేగాని సంధి జరుగడానికి వీలులేదని బ్రిటను ఫ్రాన్సులు అంటున్నాయి. వీటినడుమ తటస్థ రాజ్యాలు నలిగిపోతున్నాయి. రూజువెల్టుగారి ప్రయత్నం ఏమవుతుందో చూడాలి.

★

## వలసరాజ్యాల సేనలు:

పరిస్థితులు గమనించిన దెుడల తీవ్రముగు సంఘటనలు జరుగవచ్చుని వూహించవాల్సుంది. బ్రిటిషువారు వలసరాజ్యాల సేనలను సూయిజుకాల్వ వద్ద కేంద్రీకరిస్తున్నారు. న్యూజిలండు సేనలు ఈజిప్టుకును, ఆస్ట్రేలియా సేనలు పాలస్తీనాకును, చేర్చబడినాయి.

★

## రష్యా ఫిన్లాండు యుద్ధం:

రష్యా ఫిన్లాండు యుద్ధంలో జర్మనీ మధ్యవర్తిత్వం వహిస్తుందని ఇటీవల ప్రబలివుండిన వార్తలు యథార్థమైనవి కావని ఫిన్నిష్ అధికారులు ప్రకటిస్తున్నారు. ఫిన్లాండు అయిఃవుపట్టు మానర్హీం కోటలపై రెండువారాలుగా రష్యావారు తీవ్రంగా దాడి సల్పుచున్నారని, ఫిన్లాండు సైనికులు ధైర్యంగా ప్రతిఘటిస్తున్నారు. కారిలియన్ రంగంలో రష్యనులు 16 కోటలు స్వాధీనపర్చుకున్నారని ప్రకటించబడింది. కాని అసత్యముగు వార్త అని ఫిన్నిష్ అధికారులు ప్రకటించారు.

★

## కమ్యూనిస్టులపై దాడి:

రష్యా యుద్ధరంగంలోకి వచ్చేటప్పటికి వివిధ దేశాల్లో కమ్యూనిస్టులగురించి కలవరం కలిగింది. రష్యానుంచి విశేషంగా ధనం తెచ్చి స్వీడన్లో పంచిపెట్టి వారిచేత ఏదో ప్రచారం చేయిస్తున్నారని స్వీడన్లోని కమ్యూనిస్టులపై దాడి సలుపబడి కొందరు అరెస్టు చేయబడ్డారు. ఫ్రాన్సులో సినేటుసభ్యులు నిర్బంధింప బడ్డారు. అమెరికా కమ్యూనిస్టు నాయకుడు ఇంగ్లాండుకుపోగా అతని ప్యాసుపోర్టు సరిగాలేదనే కారణంతో అరెస్టుచేశారు.

★

## నౌకా విఘాతాలు:

యుద్ధారంభంనుండి యీనెల 4 వ తేది వరకును బ్రిటిషువారి నావలు 143, ఫ్రెంచివారివి 14, తాటస్థ దేశాలవి 117, మొత్తం 274 లను జర్మనులు ముంచేశారని రాయిటరు ప్రకటించాడు. కాని జర్మనీ 273 కాదు 400 నావలు ముంచబడ్డాయని అంటున్నది. తమ నావలు 42 మాత్రమే మునిగిపోయినాయని జర్మనీ తెలుపుతున్నది.

★

టి. సి. కొండయ్యగారు.



వీరు తే 13 దీన ఆత్మకూరులో ఇండియా డిఫెన్సు ఆక్టుక్రింద అరెస్టు చేయబడిరి.

## స్టాలిను వుత్తర్వు.

ఎంత నష్టమైననుసరే ఫిన్లాండు యుద్ధమును త్వరలో ముగించమని స్టాలిను ఫిన్లాండులో వుండే రష్యాసేనాధిక వుత్తర్వు పంపెనని తెలియుచున్నది.

★

## జర్మనీ వుత్తర్వు.

తటస్థ దేశాల నావలను విధ్వంసం చేయకుండా ఎప్పుడుగా మునుగవలెనని జర్మను నౌకాదళ నాయకులకు వుత్తర్వులు గావింపబడెను.

★

## గోబెల్సు ఉపన్యాసం:

నేటి యుద్ధము జర్మనీ సాంఘిక రాజ్యానికన్న, బ్రిటిషు ధనిక వర్గానికిన్ని జరుగుచుండే మూలసూత్ర ప్రాధాన్యమైన పోరాటమని ప్రపంచం గమనించాలని, బ్రిటిష్ ప్రచార ప్రాకరణ కేంద్రిస్తున్నారని, ... చేయబడునని నాజీ ప్రచార ఉపన్యాసాలో డాక్టరు గోబెల్సుగారు చెప్పెను.

—

మరు కాంగ్రెసును పంజాబులో ఆహ్వానించా లని పంజాబు రాష్ట్ర సంఘంవారు తీర్మానించారు.

—




శ్రీ కురుకూరి
సుబ్బారావుగారి
అధ్వర్యమున
తయారగుచున్నది!

★

ఆమె: హృదాంత రాళములోని ప్రతి రక్తనాళము భర్త ప్రాధాన్యతకే ప్రాకులాడింది.

★

ఆమె క్రోధస్ఫూర్తిలో నలుసముల నుండి వెలువడిన ప్రతి దృక్కు భర్త అధికారం కొరకే ప్రసరించింది.

★

ఆమె దురహంకార ప్రవృత్తిచే ఆచరింపబడిన ప్రతి దుష్కృత్యము భర్తను ఆనంద డోలికలలో న్నూగించుటకే అంకిత మొనర్చింది.

★

ఆమెపూత చరిత... పూజ్యురాలు... అంతేనాము, భర్తను సింహాసనమెక్కింపదలచి, భర్తచే తిరస్కరింపబడి ఆ అధఃపతిత జీవితమును రక్తధారలతో పునీత మొనరించుకొన్న ధన్యురాలు.........

ఆమెయే చండిక.

ప్రొడ్యూసర్సు:
భవానీ పిక్చర్స్, బెజవాడ,
క్యాంపు:- నెం. 5. డాక్టరు నాయుడురోడ్, త్యాగరాయనగర్ మద్రాసు.

డిస్ట్రిబ్యూటర్సు:
సరస్వతీ టాకీస్ లిమిటెడ్,
బెజవాడ.


# చిరుతపులితో పోట్లాడుట.

—※—

[illegible] జిల్లాలో [illegible] 8 మైళ్ల దూరంలో [illegible] వుండే [illegible] పల్లె అనే గ్రామానికి ఒక చిరుతపులి తప్పించుకొని వచ్చి గ్రామ [illegible] పొదలలో వుండింది. ఇది గ్రామ [illegible] వేటకెట్టి సుబ్బన్న అనే అతని [illegible] 50 మంది కర్రలతోను, [illegible] నాయని [illegible] పోయి [illegible] పొదను సమీపించగా, [illegible] మీదికి దూకింది. [illegible] సుబ్బులు [illegible] దాన్ని [illegible] అనుకుకోని నిలువబడి వుండినవాని పైకి ఎగిరి దుమికి వాకాలుపై గాయం చేసింది. 50 మంది దానిని తరుముకొన్నారు. సుబ్బిమీదవాని పైకి దుముకిన తరువాత దీనిని తరిమింది. సుబ్బులు, మరి నలుగురు పిల్లకాయలు తప్ప మిగిలిన వారందరూ [illegible] పోయినారు. సుబ్బులు దగ్గర మాత్రం ఈటె వుండినది, మిగిలినవారి దగ్గర కర్రలు మాత్రమే. సుబ్బులు ఈటెతో పులిని [illegible] [illegible] పులి పైకెదుకింది. [illegible] అన్నకట్టె [illegible] దాన్ని క్రింద పడత్రోసి పైకి ఎక్కి కుడిచేతిని నోటిలో పెట్టి మర్దనచేయ మొదలుపెట్టాడు. ఎంతయినా బలంగల జంతువు కదా. తలను తిన్నగా ప్రక్కనకు తిప్పుకొని నోటితో ఎడమచేతి ముంజేతిమీద, పైచేతిమీద కరచింది. కూడావుండిన నలుగురు పిల్లకాయలు భయపడి పరుగెత్తారు. ఈవిధంగా సుబ్బులు, పులి పెనుగులాడిన తరువాత పులి తప్పించుకొని పరుగెత్తిపోయి పొదలో దాంకుంది. ఇతను చికిత్సకై వెంటనే అల్లూరు ఆసుపత్రికి వెళ్లి, లచటి పోలీసు వారికి తెలియజేశాడు. వెంటనే పోలీసులు వెళ్లి 12 సంవత్సరాలు కాల్చి లేవలేక పొదలో పడియున్న దాన్ని చంపారు.

సుబ్బులు చికిత్సకై 10 తేదీన నెల్లూరుజిల్లా ఆసుపత్రిలో చేర్చారు. ప్రమాదస్థితిలో నున్నాడు.

## పటేల్ మీటింగుకు బరోడా నిషేధపుటుత్తర్వు

———

ఈనెల 14 తేదీన సర్దారు పటేలు బరోడా, విస్తారమని, బరోడాకు 3 మైళ్లదూరంలో వుండే సుందరపురంలో పటేలు అధ్యక్షతన మీటింగు జరుగుతుందని బరోడా స్టేటుకాంగ్రెసు వారు ప్రకటించగా బరోడా నగరంలోగాని, చుట్టూ 3 మైళ్లదూరంలో వుండే స్థలంలోగాని 13, 14 15 తేదీలలో మతసంబంధమగు సభలు, ఉత్సవాలు ఊరేగింపులు తప్ప మిగత ఏలాటిసభలు, ఊరేగింపులు జరుపకూడదని బరోడా జిల్లా మెజిస్ట్రేటు నిషేధపు టుత్తర్వు గావించారు.

——

# ఇది ప్రతి జీవికి మహా ప్రశ్న!

ఉన్నతాశయాలతో ప్రారంభించబడిన పవిత్ర ప్రేమైక జీవితానికి మిత్రుల ద్రోహంవల్లా, అకుంఠిత దేశభక్తికి ధనాభావంవల్లా అంతరాయం కలిగితే మానవుడి పరిస్థితి యేమికావాలి?

# దీనికీ సరియైన సమాధానమే

★

నవీన భారత్ పిక్చర్సువారి

## కాలచక్రం

NAVEENA BHARAT PICTURES.

PRESENTS




## మార్చి నెలలో ఆంధ్రదేశంలో విడుదల!

## తేదికై ఎదురు చూడండి!!

★

తారాగణం:

కనకలింగేశ్వరరావు, కాశీచెంబు, ముంజులూరి కృష్ణరావు, నగరాజారావు, విద్వాన్ నటేశం, లక్ష్మీరాజ్యం, ఉమాదేవి, కృష్ణవేణి, మోహనతి, కుమారి వేదం.

★

కెమెరా: వెంకట్రామన్

సౌండ్: రామచంద్రన్

స్టూడియో: ప్రాగ్జ్యోతి ఫిలిమ్సు

★

డైరెక్షన్: అమంచర్ల గోపాలరావు, కలపటపు రామగోపాల్

★

అసిస్టెంట్సు: మోహన్ రామిరెడ్డి

మ్యూజిక్: ప్రభల : హరనాద్

★

ఆర్ట్: జి. కోటేశ్వరరావు



*Producers:*

**The Naveena Bharath Pictures Ltd.,**

*Production Director:*
M. PATTABHI RAMI REDDY Esq.

*For Bookings:*
K. RAJAGOPALA REDDY Esq.
*St'Thome High Road, Mylapore, Madras.*

## నెల్లూరు ముచ్చట్లు.

విమర్శకుడు.

గూడూరు కాంపౌండరు నిర్దోషి అని వారు లందరు ఏకగ్రీవంగా అంటున్నారు.

"పీళ్ళు పల్ల మెరుగు నిజము లేము
డెరుంగు విశ్వదాభిరామ"

★

బ్రాహ్మణ అబ్రాహ్మణ పొరపొచ్చాలే కావలి ఉపాధ్యాయుల తన్నులాటకు కారణమంటారు. అవి చావస్తుల మార్గాలు పరిపాలనలో చొచ్చు కోతగ్గలికావు.

మొత్తంమీద స్వగ్రామస్థు లందర్ని తలో దిక్కుకు మార్చివేయడం మాత్రం అవసరం.

★

నెల్లూరు టవున్‌లో జరిగిన రాంఘుర్ కాంగ్రెసు ఎన్నికలగూర్చి పద్మనాభయ్యగారు చేసిన అప్పీలు విచారించి కాంగ్రెసు ట్రిబ్యూనల్ వారు అప్పీలు తోసివేశారు.

దేవరగారు 26 మంది పాయింట్లతో చేసిన అప్పీలు తే 17 దికె నాయిదావేశారు – పద్మనాభయ్య అప్పీలులో లా పాయింటున్నా ఉండి దేవర అప్పీల్లో ఏముంది? ఫాక్టులేదు లా పాయింటూ లేదు

## నెల్లూరు వార్తలు

### కనిగిరి దావా.

కనిగిరి యూనియన్ బోర్డు ప్రెసిడెంటు ఎన్నికలో సభ్యులచేత ప్రమాణం చేయించలేదు కాబట్టి ఎన్నిక చెల్లకూడదని వవని రామకృష్ణయ్యగారు చేసిన దావా విచారించి తిరుగా ఎన్నికకు ఉత్తర్వు యిచ్చారట కోర్టువారు.

★

### బ్యాంకి దావా.

జిల్లాబ్యాంకు ఇ. సి. మెంబరైన బి. సుబ్బరామానాయుడు (అల్లూరు) గారిని ప్రాథమిక సంఘంలో సభ్యుడుగా తొలగించినా ఇ. సి. మెంబరుగా ఎన్నుకొన్నారు కావున యిది రద్దు చేయుమని శివిల్ కోర్టులో దావా వేశారట.

★

### కాం॥ తాలూకా ఎలెక్షన్.

గత 5 తేది నామినేషనులు రాని అల్లీపురం సర్వేపల్లి, ఈపూరు, కందమూరు నియోజకవర్గాలకు తిరుగా 21 తేది నామినేషన్లు తీసుకోబడును.

★

### మోపూరు టీపార్టీ.

వెంకటగిరి డివిజన్ మోపూరులో టీపార్టీ 17 తేదినుండి 19 తేదికి మార్చబడింది.

★

### పశువుల జబ్బు.

వెంకటగిరి డివిజన్ పల్లావారిపాళెంలో పశువుల జబ్బులున్నవని వాళ్లు రిపోర్టుచేసినా పశువుల డాక్టరు రాలేదని గ్రామస్థు లంటున్నారేమిటో?

—వెంకటగిరి విలేకరి

### దైవ బలము.

కష్ట కౌన్సిలు ఎన్నికల్లో కాంగ్రెసు, జస్టీసు పార్టీ అభ్యర్థులిరువురు వసుపురచ్చరంగు కోరగా జిల్లాకలెక్టరు లాటరీ వేశాడు. పసుపుపచ్చ రంగు కాంగ్రెసుకే వరించింది.

# అబ్బా! ఘోరహత్య!!

## వకీలు మాలెకొండయ్యగారి బిడ్డను పట్టపగలు రు 60 ల నగల కోసం గొంతు నులిమి చంపారు-

★

నెల్లూరు లీడింగ్ లాయరు సి. మాలెకొండయ్యగారి కుమార్తె 5 సం॥ల వయస్సుగల పద్మాసనమ్మ అను అమ్మాయిని తే 15 ది మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో పాకతోట్లో వారి మిద్దెమీద 3 వ అంతస్థుపైన గొంతుపిసికి చంపి షుమారు రు 60 ల క్రయంగల రెండుజతల బంగారు గాజులు, ఒకజత లోలాకులు అపహరించారు.

మధ్యాహ్నం మాలెకొండయ్యగారు 11 గం॥లకు లోపున్నే కోర్టుకు వెళ్ళాడు. వారితో గూడా అమ్మాయి కారులో కోర్టుకువెళ్లివచ్చింది. ఆడుకుంటుండినది 12 గం॥ల నుండి కనుపించలేదు. 1 గంటనుండి వెతికారు. 3½ గం॥ల షుమారున పైమిద్దెమీద చచ్చిపడిఉన్న అబిడ్డ శవాన్ని కనుక్కొన్నారు. అప్పుడు కోర్టుకువెళ్ళి చెప్పేవరకు మాలెకొండయ్యగారికి తెలియనే తెలియదు పాపం!

అబ్బా! తల్లిదండ్రుల ఘోష అతి చెప్పశక్యం కానిది. రాత్రి 7 గం.ల దాకా ప్రజాసముద్రం పొర్లిపోయింది. రాత్రి 8 గం॥ల ప్రాంతము పంచాయతీ జరిగి శవాన్ని పోస్టుమార్టంకు ఆసుపత్రికి తీసుకవెళ్లారు.

మిద్దెమీద చచ్చిపడియున్న అమ్మాయిగొంతు నులమబడి గొంతు వాచియున్నది. అక్కడక్కడ కాలినమాదిరి బొబ్బలుపోయి ఉన్నవి. ఆమె ప్రక్కన రెండు బీడీలు, పక మాసిపోయిన ఖద్దరు చేతిగుడ్డ, ఒక నిమ్మదబ్బ పెప్పరమెంటు, పడి ఉన్నవి.

అమ్మాయికి పరిచయస్థులైన వారివల్ల యీ దురంతం జరిగియుంటుందని తోస్తుంది పరిస్థితుల బట్టిచూస్తే.

మాలెకొండయ్యగారి వంటమనిషి యిల్లు మాత్రం సోదావేశారు. కాని ఏమీదొరకలేదు. ఇంతవరకు ఎవ్వరిని అరెస్టుచేయలేదు.

బొంబాయి కార్మిక నాయకుడు శ్రీ యస్. ఏ. డాంగేగారు కొన్ని కరపత్రాలు ప్రచురించారని పత్రికా శాసనం క్రింద అరెస్టుచేశారు.

## నాయుడుపేట.

### సి. రాజగోపాలాచారిగారి రాక.

ప్రధాన మంత్రిగా యుండిన సి. రాజగోపాలాచారిగారు 17 తేది ఎక్స్‌ప్రెస్‌లో నాయుడుపేట వస్తురు. మధ్యాహ్నం పుదూరులో అల్లాడి కృష్ణస్వామయ్యగారి అతిథిగా నుందురు.

సాయంత్రం శ్రీ అల్లాడి కృష్ణస్వామయ్యగారిచేత నాయుడుపేట ఆసుపత్రిలో కట్టించబడిన కాన్పులవార్డుకు ప్రారంభోత్సవం చేతురు.

సభ— జమీన్‌రైతుసంఘంవారి, కాంగ్రెసు సంఘంవారి వినతిపత్ర సమర్పణము మున్నగు కార్యక్రమము.


జిల్లాబోర్డు ప్రెసిడెంటు, జిల్లాడాక్టరు, శాసనసభ్యులు మున్నగు పెద్దలు వత్తురు.

## గూడూరు వార్తలు.

### విద్యావనం బాలికల ప్రదర్శనం.

ఈ బాలబాలికల సన్మానార్థం గ్రామంలో వసూలయిన మొత్తం రు 136—0—0 లు. ఇందుకు అయిన ఖర్చులు రు 152—0—0 లు. ఇంకా రు 16—0—0 లు వసూలు కావలసి ఉన్నది. విరాళములిచ్చిన ఉదారచరితులకు మా ధన్యవాదాలు.

యజ్ఞారెడ్డి లక్ష్మీనారాయణరెడ్డి
ఆహ్వాన సంఘాధ్యక్షుడు.
గు. వీరసుబ్రహ్మణ్యం.
ఇస్కా రామయ్య.
కార్యదర్శులు.



26—1—40 స్వాతంత్ర్యోత్సవం రోజున నెల్లూరులో జరిగిన బ్రహ్మాండమగు ఉత్సవం. ఇందు 5 వేలకుపైగా పాల్గొన్నారు.

## నెల్లూరు- చిత్తూరు- కడప జిల్లాల 4 వ ఆది వెలమ మహాసభ.

కడపజిల్లా, రాజంపేట తాలూకా పూటుకూరు గ్రామంలో 1940 ఫిబ్రవరి 29, మార్చి 1 వ తేదులలో శ్రీ. జి. రాజేంద్రరావు ఎం. ఎ. (కడప మునిసిపల్ కమీషనరు) గారి అధ్యక్షతను పై సభ జరుగనున్నది. గాన సంఘాభిమానులెల్లరు ఇదే ఆహ్వానంగా భావించి విచ్చేయ ప్రార్థితులు.

ఇట్లు,
గిద్దలూరు వేంకటాచలపతివార్డు.
నెల్లూరు వెంకట్రామావార్డు.
14—2—30.

## ఆల్ ఇండియా కాంగ్రెసు ప్రెసిడెంటు ఎన్నిక.

| | ఆజదు | రాయి |
|---|---|---|
| తమిళనాడు | 178 | 9 |
| యు. పి. | 273 | 49 |
| బీహారు | 239 | 19 |
| పంజాబు | 188 | 23 |
| బొంబాయి | 871 | 100 |
| పూనా | 127 | 17 |
| మధ్యపరగణాలు | 21 | 4 |
| విదర్భ బీరారు | 26 | 5 |
| గౌహతి, అస్సాం | 45 | 3 |
| కేరళ | 86 | 1 |
| ఆంధ్ర | 180 | 19 |

9 రాష్ట్రాల ఫలితాలు యింకను తెలియలేదు. ఇంతవరకు వచ్చిన అంకెలవలన ఆజాదుగారికి 2030 ఓట్లు అధికంగా వచ్చాయి. అన్ని రాష్ట్రాల మీద వీరే అత్యధిక మెజారిటీతో ఎన్నుకొనబడగలరు.

## సానుభూతి.

జమీన్ రైతు నాయకులైన ఎల్ల వెంకటసుబ్బారెడ్డిగారి ధర్మపత్ని తే 12 ది పరమపదించినందులకు మా సానుభూతి తెలుపుచున్నాము–

—జ॥ రై॥ సంఘాధ్యక్షుడు.

★

### హనుమారెడ్డి తల్లి నిర్యాణం.

కాంగ్రెసు సేవకులైన గంగవరపు హనుమారెడ్డిగారితల్లి వెంకటసుబ్బమ్మగారు తే 3—2—40 ది పరమపదించినారు.

దేశసేవకుల కన్నతల్లి, నూలు వడికింది, కాంగ్రెసు పెద్దల్ని సేవించింది, 77 వ ఏట శాంతంగా దేహయాత్ర చాలించింది.

ఆమెమాధ కొయిటూరు కాంగ్రెసుపార్టీలో చేయబడింది. ఆమె స్మారకచిహ్నం ఏర్పాటబడింది. ఆమె జ్ఞాపకార్థం ఖద్దరు అభివృద్ధికి నానా రాజకీయ బాధితులకు సహాయం చేసింది.

ఆమెగారి ఆత్మకు శాంతికల్గుగాక.

—కాంగ్రెసు భక్తుడు.

# సాక్షాత్కారము

(ఒకనాటి స్వప్నగాథ — శ్రీరమణమహర్షినిగూర్చి)

—పొణకా కనకమ్మగారు.

అది మహోజ్జ్వలమైన యద్భుత తేజము
హరిహరాత్మైక దివ్యస్వరూప
మది మహాజ్యోతిర్మయ విశాలఫాలభా
గాంక విభూతి రేఖార్చిరోచు
లదిభక్త పరివేష్టితానేక యమ్మహ
దార్హ సింహాసనమ్మధి వసితము
అది భగవానులఁ యనుపమ కరుణార్ద్ర
విమల ప్రభాన్విత వీక్షణములు
అదినుతింపఁగరాని మహానుభవము
దోపఁజేయు నపూర్వనేత్రోత్సవమ్ము
ఆమహాసత్య నిత్య శాంత్యైకపీఠి
సచ్చిదానందమూర్తి సాక్షాత్కరించె.

అసదృశమై, మహామహిమమై, ఘనమై జగదేకదివ్య తేజసమయి, శాంతిపూర్ణమయి, సర్వవశీకృతమై, యజస్ర భక్త సులభ దర్శనీయమయి, జ్ఞాననిధానము నిత్యముక్తైక వసమగు శోణశైల భగవానుని మంగళమూర్తి ప్రముక్కెదరె.

అతిరహస్యమ్ము దుర్లభమతి ప్రయత్న
సాధనాప్రాప్త భాగ్యవశమ్మనియెడు
బ్రహ్మపదతత్త్వమును సులభముగ బోధ
పరచునాత్మైకరూప! తుభ్యం నమోస్తు!

అరుణగిరి వరసానువులంటి మెరసి
ప్రభలుజిమ్మిన త్వన్మహత్త్వములు వచ్చి
మాకొలనుఁగూడ ప్రతిబింబమంది జగతిఁ
చాటుచున్నవి జ్ఞానతేజములు దేవ!

అని భక్తివివశనై యంజలి ఘటియించి
ప్రణతులర్పింప నపారమైన
కరుణా కటాక్షముల్ గురియుచు నిరుపమ
తేజముల్ చిందెడు దృక్కులను నను
సాదరమ్మున కొన్నిక్షణములు వీక్షించి
ప్రేమ వాత్సల్యముల్ వెల్లివిరియ
దరిఁజేరి మధురస్మితమ్మున చెంతను
న్నట్టి పుస్తక మీయ నాజ్ఞ నిడిన
తెచ్చిచేతికిచ్చిన కృపాదృష్టి జూచి
ఇదిగో! చిరకాలముఁగ నీకు నిదివచింపఁ
దలఁపు గొంటినటంచు పుస్తకము విప్పి
వ్రేలఁ జూపి చాల్నని మూసివేసినారు.

ఏమిగ్రంథమో? యది ఎరుగఁజాలను వేరు
లేదు యక్షరములు లేవు లోన
వట్టికాగితముల పరమార్థ మవగాహ
నమ్ముగాక యబ్బురమ్ముఁ గొలుప.

ఆశ్చర్య చకితాద్భుతానందముల తన్మ
యమ్మున ముకుళితహస్త నగుచు
ఈ మహాత్ముఁ డనుగ్రహించిన ఈ పర
మార్థ నిగూఢ రహస్యమైన
యుపదేశ మర్మమేమో! చతురాగమ
సారమహావాక్యచయములోని
పరమార్థమును స్వానుభవముచే తెల్లమా
నట్టులాపరను గోప్యమగు శుద్ధ
బుద్ధ, ముక్త, నిరాలంబమును నెరుంగ
పరచుచున్నారలని మది పట్టరాని
యవశమున విమలానంద మందిజోత
లాచరించితి సర్వసమర్పణముగ.

అంతవారి లలాటమందు నాచెదరిన
భూతిపై నేర్పడెమూడు నామ
ములు, యుత్తరక్షణమ్మున యద్భుతమ్మైన
విమలతేజమ్ము ప్రావిర్భవించె
ఆ స్వరూప మ్మనుపమాతితమైవెల్గె
తద్దివ్యరూప సందర్శనమున
ధన్యోస్మి! తండ్రి! కృతార్థను మాంపాహి!
యని మనసార నాత్మార్పణముగ
మాటకందని తలఁపుల మనసువెల్లి
విరియుభక్తి నేమేమో నేను భావింపలేక
ప్రణతులర్పింపుచును పరవశమునంది
యుంటి, తత్పరిణామ మిట్లుండెనపుడు.

నాఁడు తా శ్రీదక్షిణామూర్తి మోక్షప
థమ్మరయఁగ నాత్మ తత్త్వమెరుగ
నర్థి సందర్శింప నరుదెంచు సనకాదు
లౌ మహామునుల కత్యంత కృపను
ఆత్మతత్త్వమ్ము, బ్రహ్మజ్ఞానమును బోధ
చేసి జీవేశ్వరైక్య సిద్ధి నిర్వి
కల్పస్థితిని మౌనగతిని చిన్ముద్రాంకి
తులయి నిరూపించి తెలిపినట్టు
మానినై నిష్టనాత్మ సామ్రాజ్యపదము
నంది వెలుగుట తాన సాక్ష్యమ్ముఁగాగ
స్వస్వరూపాను సంధాన సాధనమ్ము
ధృతిని ప్రత్యక్షమయ్యె నా దివ్యమూర్తి.

కలయు నిజమును నిజమును కల్లఁగాగ
ఏది సత్యమో మది నిరూపించి చూపు
స్థితియ దేవా! నపూర్వమై జనితమున
కన్ను దెరచిన మూసిన గాంచునదియె.

## గూడూరు ద్వితీయ రైతు మహాసభా సమావేశము.

తే 11—2—40 దిన గూడూరు తాలూకా రైతుసంఘ కార్యనిర్వాహక వర్గమువారు శ్రీ పెనుబోలు వెంకట్రామరెడ్డిగారి అధ్యక్షతక్రింద సమావేశమై యీక్రింది విధముగా గూడూరు ద్వితీయ తాలూకా రైతు మహాసభను గురించి తీర్మానములు చేసిరి.

1. ఈ సంవత్సరము మహాసభను గూడూరులో జరుపుట.

2. తాలూకాలోని అన్నిగ్రామములకు సంబంధించిన ప్రముఖులను 70 మందిని ఆహ్వాన సంఘముగా నిర్ణయించుట.

3. తే 2—3—40 ది మధ్యాహ్నం 2 గంటలకు గూడూరులో ఆహ్వానసంఘమువారు సమావేశమై మహాసభ తేదీని, అధ్యక్షుని నిర్ణయించుట, ఆహ్వాన సంఘాధ్యక్షుని కార్యదర్శిని యెన్నుకొనుట.

4. మహాసభ జరుపునపుడు వ్యవసాయ ప్రదర్శనము పైతము జరుపవలసినట్లు వ్యవసాయ శాఖవారిని కోరవలసినట్లును.

శ్రీ పెనుబోలు వెంకట్రామారెడ్డిగారు సమావేశానంతరము అల్పాహార విందొసగిరి.

—ఒక విలేకరి.

---

ఆడవాళ్ల రక్షణకుగాను రైళ్లలో ప్రత్యేక యేర్పాటులు చేయబడుచున్నాయి.

---

## నెల్లూరు హిందీటీచరుగారికి.

మీరు [illegible] విషయంలో తమ [illegible] శిష్యులపైన మా కెవరికి నచ్చలేదని, హాస్యకంగా ప్రవర్తించారని మేము అభిప్రాయపడ్డాము.

మావిషయాలలో తాము యీలా అడ్డుపడకండి సార్!

—విద్యార్థి.

# పిచ్చుక -

—బొగ్గు చిన వెంకటసుబ్బయ్యశ్రేష్ఠి, నెల్లూరు.

గీ॥ ఇంటి నడికొప్పు నసగా నంటియున్న
పక్షికంపుల జాలర్లఁ బట్టుకొనుచు
పిచ్చుకా! పాట్టనింపుమః బ్రీతిమీఱఁ
జాడుమండెదే? నీ వెంటి సొంపు పెంపు.

చ॥ అనయము గడ్డిగాదముల వాస్తమిముగ్
ద్రుటిఁ గూర్చి తెచ్చి గూ
టిని రచియించి పోతముల డించి
యటుగ్ సవరైన మెత్తలగ్
గనులతోఁ బండుబైన సకల్
బసు తెచ్చెడు తెల్లుమించుముగ్
దినగఁ దెర్చి నీవడతి దాపునఁ
బిచ్చుక! నిద్ర గొందువే!

శా॥ నీవుగ్ చెంటియుఁ బ్రేమవల్లరులపై
నిల్వంగ వల్లింప ని
ద్యాపంబుల్ జిగురింప గర్భములతో
వచ్చెల్ పిసాళింపగాఁ
బూవుల్ నాఁటను బిడ్డలగ్
జొటగిటగ్ బొందించి నిద్రింపు మీ
భాగ్యౌన్నత్యము మానవాళికిని
దుష్ప్రాపంబు వివ్వంబులోగ్.

మ॥ పతిపత్నీ నుత సౌఖ్య సంపదలకై
పాటించి నీ కైన బా
ధ్యత గుర్తించిన పిచ్చుకా!
పరిమకల్యాణంబు నీకౌగదా?
సతి సేమారక గింజలేమనుచు
బ్రోత్సాహించవదే? బిడ్డలా
యాతకాలంబున నిట్టి కార్యముల
నాయాసంబుగా నల్పవే!

ఉ॥ తాలిమికంతపోయుగ దాల్చవదే?
ముక్కునవవడ్లగింజలగ్
జాలగనొల్చవదే? ప్రణయ
సౌఖ్యరసంబును గ్రోలు పెంటితో
సోలవదే? ముద్దుబిడ్డలనుజూచి
ముదంబున దేలుచుండవదే?
చాలుదురే? వరుల్ పరమసారవిదుల్
నిమఁ బోలఁ బిచ్చుకా!

ఉ॥ పిచ్చుక! పెంటిపస్తుకను
పెంపునగట్టిన బ్రేమసూత్రముల్
గ్రచ్చుల యావనాంబుధినిఁ
గ్రమ్మనిరంతరముగ్ సతీపతుల్
మచ్చటపల్లవింప పసమోహమునఁ
బొంగుచునొవనిర్పులగ్
నచ్చికసంపు నాటయిసాగవె?
మోదము శాశ్వతంబుగ్.

ఉ॥ నమ్మకపుష్పకాయునసగ్
బుద్ధిపంటని గీతినీవు స
ర్వమ్మును నిగ్రహించి సముభావ
పరిశీలనమందు నుగ్నవై
నెమ్మది నీతిలామములు నిర్వటిలగ్
బ్రియురాలఁ బుత్రులగ్
నమ్మతిలామునగ్ మనెదు?
సౌఖ్యమునీయుల చేత భాగ్యమా,

ఉ॥ ముక్కున వడ్లనేల, నెఱితొ
మొగంబునఁ జిల్కరింప నొ
క్కొక్కటిచేర్చి పోతములకున్
మెసవింపుటఁ జూచి పెంటియుగ్
ముక్కునవల్లవింపఁ పతిమచ్చిక
చేయుచు పోతుదాని, నగఁ
జిక్కని తెక్కులఁ మెయుఁ
బంధుగ ముక్కున రాయుచుండవే?

చ॥ అనిశాశ నీరపర్యుడు రయంబున
గత్తిని దూసి పెలగా
నెనాదకించినట్లు సతి చెంగటనుండెడి
వడ్లగింజలగ్
దినదిగ నొల్చిపొట్టను నిచ్చుదే?
తుఱ్ఱిపు గర్భభారముగ్
చివరగమాపవలినదా ముదమందదే?
పిచ్చుకా! భవిగ్

చ॥ ప్రణయమునఁ బెంటిపిచ్చుక క్రమంబునఁ
బట్టెడి యండయుగ్మముగ్
సమయముగఁ బెంటిపోతులయి సాకను
బ్రేమలతల్ జనుప్పనే
గనుగ సతీపతుల్ కలయు కైవడిగా
సురతానువర్తులై
విమలమతిగ్ జరింతువు భువిగ్
దగునయ్యది యొప్పమైనదై

గీ॥ దూరదాంపత్య మిల సౌఖ్య సారవతి
ప్రణయ ఫలవృష్టి గాంచి రాగమిహాలు
పిచ్చుకా! నీదు దూరపు పెంటి నెపుడు
నీదు నాకృతి పెద్దదై నగడుచుండు.

క॥ పోతుగతించినఁ బెంటియు
నాతపసంహతిని వాడుటాడును పోలెగ్
నీతిపథంబున మానవ
జాతికి పాఠంబు నేర్పి సమయును ధరలోగ్

— —

# బొబ్బిలిలో

———

## గంద్రేడు గ్రామంలో శిస్తు య 1 కి రు 35.

— —

బొబ్బిలి ఎస్టేటులో గంద్రేడు అనే గ్రామం లో గరిశ 1 కి రు 70 లు (శెస్సులుగాక) వసూలు చేస్తున్నారు. గరిశ అంటే సహజంగా 3 యకరాలు. కాని యీగ్రామంలో గరిశ కుండేది 2 యకరాలే. అంటే య 1 కి రు 35 లు శిస్తుఅన్న మాట. కాని ప్రక్కనుండే భూములశిస్తు రేట్లు విజయనగరం మహారాజాగారి గ్రామంలో య 1 కి శిస్తు రు 10-8-6, లు గవర్నమెంటు తాలూకాలో య 1 కి రు 6-4-4 లు గాను, తోడి గ్రామాదులలో గరిశ 1 కి రు 61-8-0 వున్నవి. ఈఅధిక శిస్తుకుతోడు ఒక టేపంట. సరియైన నీటివసతిలేదు. అక్రమాలను రైతులు తెలుసుకొని మేలుకొని కొన్ని తీర్మానాలు గావించారు శిస్తులను గురించి క్రింది తీర్మానాలు చేశారు.

(1) ప్రకాశం పంతులుగారి కమిటీ రిపోర్టు ప్రకారమే శిస్తులు కట్టగలము.

(2) అట్లుకానిచో ప్రక్కనుండే మెంటురేట్లు ప్రకారమైనా కట్టగలము.

(3) ఇంతకుమించి కట్టుటకు శక్తి లేదు.

(4) ఈ విషయమై జమీందార్లు న్యాయంగా ప్రవర్తించ వలెను.

———

రైళ్ళల్లో ఎండాకాలంలో ఎక్కువ వేడి లేకుండాను, చలికాలం అంతచలి లేకుండాను వుండేట్లుచేయ ప్రయత్నిస్తున్నారు.


సకలుమందులను చూచి
మోసపోకుడు.
40 సంవత్సరములుగా ప్రఖ్యాతి
జెందిన దివ్యామృతము




# అమృతాంజనము




## తామరమందు

సకలవిధములైన చర్మ
వ్యాధులను రెండేపూతలతో
నిర్మూలము చేయును

## రామకృష్ణ ఖాదీభాండారం

★
ట్రంకురోడ్డు—
నెల్లూరు.
★

మావద్ద అన్నిరకాల శుద్ధఖద్దరు దొరుకును. సన్నము, జరీచేలు, రాజాపాళెం, పొందూరు కనుపూరు, మున్నగు అన్నిరకాలేకాదు ఆర్డరిస్తే కోరినమాదిరి నేయించి కూడా యిస్తాం

రాయవరపు జగన్నాథం,
ప్రొప్రయిటరు.



## డోంగ్రేగారి

బాలామృతము
బలహీనమైన బిడ్డలకు
పుష్టియున్ను బలమున్ను
ఆరోగ్యము నిచ్చును.

## గుండాల పేరారెడ్డి

చిన్నబజారు - నెల్లూరు.

నమ్మకముగు బంగారు, వెండినగల వర్తకులు.
మీకుకావలసిన నగలు సిద్ధముగా, తయారుచేయబడి యున్నవి.
లేనివి ఆర్డరు యిస్తే వెంటనే చేసియివ్వబడును.

పడిపోయిన కాళ్లు
చేతులను, తుయించిన
వాతానికి అమోఘ
మైనమందు—

※

ఇంతకు మించినది
భూలోకంలో లేదు—

★

వాలం మందు
రు 5 లు

★

చామర్తి కేశవులు,
[illegible]
[illegible]

# చల్లపల్లి రాజాగారి విజయం అభినందించే వారెవరు లేరు

డిక్కు హ్విట్టింగ్టన్ అనే ఆయనను మణుల లండను పట్టణముయొక్క పురపాలకాధ్యక్షునిగా రమ్మనమని క్రైస్తుదేవాలయపు గంటలు డింగు, డాంగుమని మ్రోగినవని యొకకథ.

మణుల పచ్చుటలో బోర్లకలేక పోయినను చల్లపల్లి రాజాగారి విజయము యీ పాఠము నుర్తుకు దెచ్చుచున్నది. స్థానిక స్వపరిపాలన యెన్నికలలో నిలచి జయమును బొందుట యొక లాంఛనమైనది చల్లపల్లి రాజాగారికి. జయమును బొందకేమి? వంది మార్బలములుగలవు ధనములుగలవు. ధనము చేకూరగలదు. ఎస్టేటు ప్రజలా, ఎక్కువమంది ప్రత్యేక వింతపరిస్థితులలో చిక్కి పలుకకములయిన యాశలకు లోనయినవారు ఆశలను గల్పించు యవకాశములా, యెస్టేటునకు లెక్కకు మిక్కిలిగా వున్నవి. ప్రకాశం పంతులుగారిల్లు అనులులోకివచ్చిన యెడల నీ యవకాశములెటులుండెడివో. ప్రచారరంగమున నెక్కడ జూచిన భూప్రదానము మొదలయిన వాగ్దానములే. రాజాగారు ఆరుసంవత్సరముల కాలము జిల్లా బోర్డును హస్తగతము చేసికొని ప్రజోపయోగ మైన ఘనకార్యముల నేమిచేసినది ప్రచార పత్రములందేమియు లేదు. కాంగ్రెసు నాయకుల విషయమై కల్పితదుక్కి కసలనుమటుకు పంచిపెట్టిరి. ప్రజోపయోగమైన ఘనకార్యములున్నవి గనుక నా తెలియపఱచుటకు. రాజాగారెప్పుడును వారియెస్టేటు సంపదమీదను, పార్టి పంథామీద నే నాధారపడిరి. ఎస్టేటు సరిహద్దులలో కాంగ్రెసు యోటమివలన యెస్టేటులో నెక్కువమంది కాంగ్రెసు కిషయమును గుర్తించనివారును, స్వలాభపరులును గలరని ధృవపడినది. చిరుమామిళ్ళ వెంకటకృష్ణయ్యగారు ఏమి ప్రజాసేవచేసి రాజకీయ రంగమున ప్రకాశించినారని కాజఫేర్కాలో జయమును గాంచుట. వీరికెస్టేటు బలమే బలము.

రాజాగారెన్నికలలో దిగినది మొదలు ఎస్టేటులోని ప్రతి గ్రామమునందును వీరి పూర్వుల కాలములో నెఱుగని చీలికలును స్పర్థలును గలిగినవి. యెస్టేటు పార్టీ యనుదానిని స్థిరముగా పునాదినివేసి నిర్మించిరి. ప్రతి వ్యక్తిగత వ్యవహారమునందును తప్పక ఎస్టేటు ప్రతిఫలించుచున్నది పార్టీలు యేర్పడినది ఎన్నికల కొరకు. పరిణామములు పలుకకములు. ఎస్టేటు పరిపాలనయే ఎన్నికపు పెత్తులమీద నాధారపడినటుల గనుబడుచున్నది. ఎస్టేటుకు సంబంధించిన యొక నాయకుడు, వానిక్రింద యనుచర వర్గము, వీరి వెనుక ఎస్టేటు సహాయము. పౌరస్వాతంత్ర్యతకు వ్యక్తిప్రోత్సాహమునకూడ భగ్నము చేకూరినది. గ్రామములో నెటువంటి పరిణామము లేర్పడుచున్నవో యెంతవరకు యీపరిణామములలో నెస్టేటు ప్రతిఫలించుచున్నదో రాజావారుగాని దివానుగారుగాని తెలుసుకొనుచటుల లేదు. తెలుసుకొనను యభిప్రాయ పూర్వకముగా మిన్నకుండిగని స్పష్టపడుచున్నది. ప్రభుత్వమువారు జోక్యము గలుగజేసికొన వలసినదిగా గోరుటకు బాధితులు కోర ప్రయత్నించు చున్నారు. లంకలలోని పరిస్థితులు బహు విపరీతంగా నున్నవి. రాజాగారు యెన్నికలనే పరమావధిగా దలచుచున్నారు, ప్రజల గోడు నేమియు వారు వినదలచుకొనలేదు.

దివానుగారు ప్రచారపు పర్యటనలో లోగడ భూప్రదానమున బొల్లానని లంకలవారికి గొంతి భూప్రదానము చేయుదమని చెప్పిరి. కొందరి యెండిపోయిన యాశాలతో మణుల చిగిర్చినది. ఎన్నికానంతరం మది మణుల వాడునేమో తెలియదు. మొదట వీరు దివానుగారిచే నిరసింపబడినవారే. వోట్లసమయములో మణుల వాగ్దానములు మొదలు పెట్టినారు. పచ్చము కొందఱు చంకలు గొట్టుకొనుచున్నారు. చిరకాల దీనపాలకము నుంచి వీరి నుద్ధరించిన కాంగ్రెసు శాసనమైనను వీరికి నుర్తురాలేదు. సవర్ణుల సంగతే యిటులుండగా విజ్ఞానరంగమున, నార్థికరంగమున వెనుకబడియున్న హరిజను లొకపూట పచ్చికూటికే నాశపడి, కాంగ్రెసు వారినుద్ధరించుటకు చేయు సేవను గుర్తించక, వారివోటును యెఱ్ఱపెట్టెకు సమర్పించినందుకు విచారపడ నవసరము లేదు. రేపు యెన్నికలనగా రాత్రి పోతావరలంకలోని రాజాగారి బంగళావద్ద హరిజనులకు భోజనముల పెట్టిరి. ఆరుసంవత్సరముల కాలము రాజాగారు జిల్లాబోర్డు ప్రెసిడెంటుగా వున్నారు. హరిజనుల యొక్క యారోగ్యస్థితి, మురికికూపనివాసము, సామాన్యజీవిత సౌకర్యలోపములు నివారింపబడకపోగా మఱింత తీవ్రరూపము దాల్చినవి. లంకలలోని హరిజనవాసలకు ప్రజలయొక్క నిత్యావసర కార్యముల కుపయోగపడవలసిన ఖాళీ భూమి రయితులచే నాక్రమింపబడగా జిల్లాబోర్డు అధ్యక్షుడుగానైనను, ఎస్టేటు యజమానిగానైనను రాజాగారేమియు చేయజాలరైరి.

ఇట్టి పరిస్థితులలో రాజాగారిని వారివిజయమును గుఱించి మేమభినందించము. వారు యెన్నికలలో నిలచునప్పుడెల్ల ప్రజలలోని పరస్పర విముఖత్వము మఱింతే ప్రబలుచున్నది. శాంతికి లోపము వచ్చుచున్నది. కనుక రాజావారు వారిగ్రామములలో నందులో లంకలలో నాచరణలోనున్న విపరీతపరిస్థితులను వారికి సంబంధించినంతవఱకు జక్కపెట్టి ప్రజలనందఱికి సముదాయములో నుండి న్యాయమును గలుగజేయవలెనని యాశించుచున్నాము. ఇప్పటికే చాలా విసుగు జెందినారము.

—ఒకరు.

---

## నెల్లూరు జిల్లా కాంగ్రెసు ఎన్నికలు.

20 తేది ఎన్నికలు జరుగు నియోజకవర్గాలు, అభ్యర్థులపేర్లు, వారిరంగు క్రింద తెలుపబడినవి.

(1) కోవూరు:- బల్లంరెడ్డి సుందరరామిరెడ్డి (తెలుపు), కికికి సుబ్బరామిరెడ్డి (ఆకుపచ్చ), (2) యల్లాయపాలెం:- వడియాల కాయప్ప (తెలుపు), నూకలపాటి శంకరయ్య (ఆకుపచ్చ), (3) నెల్లూరుటవున్, నవాబుపేట, స్టోనుహౌసుపేటలు:- దాసరి సుబ్రహ్మణ్యం (ఆకుపచ్చ), పసుపులేటి నారాయణశెట్టి (తెలుపు), (4) ఆత్మకూరు:- దాసరి సుబ్రహ్మణ్యం (ఆకుపచ్చ), అల్లూరు రంగయ్య (తెలుపు)

పోలింగు స్టేషన్ల వివరాలు జిల్లా కాంగ్రెసు కార్యాలయంలో లభించును.

యం॥ హనుమంతరావు,
జిల్లా ఎన్నికోద్యోగికిగాను.

---


నెల్లూరులో
# పెద్దమిద్దవిక్రయానికి

(1)

ఎక్కడ?

రంగనాయకులపేటలో ట్రంకురోడ్డుమీద కె. వి. రాఘవాచార్యులవారి యిల్లు-

ఏమి వసతులున్నవి?

క్రిందయిల్లు- పైమిద్దె- బావి- కొళాయి- ఎలెక్ట్రిక్ దీపాలు- మోటారుషెడ్ (గాడీఖానా) ఇంటిచుట్టు 35 అంకణాలు ఖాళీస్థలం, ఆస్థలంలో ఫలవృక్షములు—

కట్టడం ఎంత?

క్రింది భాగం 39 అంకణాలు
పై మిద్దె 14 „
కుల్లు కట్టుబడి 53 అంకణాలు
ఇంటి చుట్టు ప్రహరి గోడ—

ఉపయోగం?

సంసారాలకుగాని, సత్రాలకుగాని, స్కూళ్లకుగాని, ఉపకరించు వసతులున్నవి. రంగనిసేవకు, అమ్మవారి దర్శనముకు పినాకినీ స్నాన పానాలకు, రైల్వే స్టేషనుకు దగ్గర—

(2)

పైయిల్లు ఆవరణముకు తూర్పుగా రైల్వే ఫీడరురోడ్డువరకు-
షుమారు 170 అంకణములు ఖాళీస్థలం
ఇందులోని నానాజాతి వృక్షములు సహా-

షరా:- పైరెండు భాగాలుకలిపిగాని, లేక ప్రత్యేక ప్రత్యేకముగాగాని విక్రయించబడును. వివరాలు యీక్రింది చిరునామావల్ల తెలుసుకోవచ్చును—

కె. వి. రాఘవాచార్యులు,
బి. ఏ. బి. ఎల్.
రంగనాయకులపేట, నెల్లూరు.

# నెల్లూర్లో క్రొత్తహోటలు:

స్నానం, మంచి భోజనం, ఎంతమంది వచ్చినా హాయిగా పడుకొనే వసతి, గలదు—

విద్యార్థులకు సరసము, అవసరమైన వసతులు కలుగజేయబడును.

గోకుల విలాస్,
33 దండువారివీధి
నెల్లూరు.

యన్. ఆదిశేషయ్య,
ప్రొప్రయిటరు
బి. శ్రీనివాసులు,
మేనేజరు

# సి. వి. శేషగిరిరావు అండ్ సన్సు.

వెస్టెండు, ఫేవర్ ల్యూబా. మెరిడియన్ కంపెనీల రిస్టు, జేబి గడియారములు, క్లాకులు, టయింపీసులు, విక్రయించబడును. గడియారముల రిపేరి పనులు గ్యారంటీగా చేయబడును. మాతృకముగా మనదేశములో తయారుకాబడు "యువర్ శిల్వర్" & "శిల్వర్ లైట్" లోహపు లోటాలు, తట్టలు, గిన్నెలు, సూప్వులు వగైరా గ్యారంటీ సామానులకు సోలుయేజంట్లు.

సంతపేట, ... నెల్లూరు.

# నైన్ ఫిక్ టి.టి. మిస్సీ ఇంగువ

బహుమాన కూపనులతో పౌను వెల రూ 1—14—0 లు.
మీరుకూడా కొని యీ లాభమును పొందుడు.